నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
26 డిసెంబర్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

జిల్లాలో సచివాలయాల పనితీరు అస్తవ్యస్తంగా ఉంది. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసి ఐదేళ్లు గడుస్తున్నా గాడిన పడలేదు. జిల్లాలో సచివాలయాల పనితీరును పరిశీలిస్తే ఈ విషయం అవగతమవుతుంది. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తేపలుచోట్ల ఉద్యోగులు కనిపించ లేదు. చాలాచోట్ల ఖాళీ కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సమయానికి వచ్చిన వారిని ప్రశ్నిస్తే పని బయటకు వెళ్లారు,.. క్యాంపులకు వెళ్లారు అంటూ సమాధానం చెబుతూ తప్పుకుంటున్నారు. సచివాలయ వ్యవస్థ పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కూడా లోపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ పలుసార్లు సచివాలయ వ్యవస్థ పై దృష్టి పెట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అయినా సిబ్బందిలో మార్పు రాలేదు.. కొంతమంది సిబ్బంది శిక్షణ పేరుతో.. మరికొందరు సర్వేల పేరుతో సచివాలయానికి రాకుండా విధులకు దుమ్మా కొడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి...

– గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో

- నిర్వీర్యమవుతున్న గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ
- పర్యవేక్షణ అంతంత మాత్రమే
- ఏళ్లు గడుస్తున్నా గాడిన పడని నిర్వహణ
- నియంత్రణ లేక ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న సిబ్బంది
- సర్వే పేరుతో కొందరు శిక్షణ పేరుతో మరికొందరు...

# విధులకు అతిథులు... కాలానికి అతీతులు




గుంటూరులో కొన్ని గ్రామ వార్డు సచివాలయాలను ఇటీవల పరిశీలిస్తే సచివాలయాల్లో మధ్యాహ్నం 12 గంటలకు సిబ్బంది లేక వెలవెల బోతున్నాయి. ఉన్నతాధికారుల నియంత్రణ లేక సచివాలయం సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. సచివాలయాలకు సిబ్బంది సమయానికి రాకపోవడంతో జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. సర్వే పేరుతో కొందరు, శిక్షణ కోసం మరికొందరు సచివాలయాలకు రాకుండా ఎగనామం పెడుతున్నారు. దీంతో కార్యాలయాల్లో సిబ్బంది నవమాత్రంగానే ఉంటున్నారు. గుంటూరు పట్టణంలోని కొన్ని సచివాలయాల్లో పరిశీలిస్తే ఉదయం 11.గంటలకు సచివాలయంలో ఒకరిద్దరు మాత్రమే హాజరవుతున్నట్టు తెలుస్తోంది.. వాళ్లు వచ్చి తలుపులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో అక్కడ సిబ్బందిని ప్రశ్నించగా కొందరు సర్వేలో, మరికొందరు సెలవులో ఉన్నారని సమాధానం ఇచ్చారు. సచివాలయం–3లో కేవలం మహిళా పోలీసు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రమే హాజరయ్యారు. మిగిలిన వారు విధులకు రాలేదా అని వారిని ప్రశ్నించగా ఏఎన్ఎం సెలవులో ఉన్నారని, కొందరు సర్వే కోసం ఫీల్డ్‌లోకి వెళ్లారని సమాధానం వస్తుంది. అన్ని సచివాలయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా సమగ్ర కుటుంబ సర్వే చేయాలని అధికారులు భావించారు. ఈమేరకు సచివాలయ సెక్రటరీలు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించాలి. ఆ ప్రక్రియ అంతా ఉదయం 7 నుంచి 10గంటలలోపు చేపట్టాలి. ఆ తర్వా యధావిధిగా సచివాలయాలకు వెళ్లాలి. అయితే సిబ్బంది మాత్రం సర్వేల పేరుతో చెక్కేస్తున్నారు. ప్రతి సచివాలయంలో పది మంది వరకు సెక్రటరీలు ఉండగా వారంతా ఒక ఒప్పందానికి వచ్చినట్లు సమాచారం. కార్యాలయంలో ఎవరూ లేకపోతే మరీ బాగుండదు కాబట్టి రోజుకు ఇద్దరు సెక్రటరీలు ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఉంది. మిగిలిన వారు సర్వేల మిగతా 3వ పేజీలో

# నాలుగు లైన్లుగా.. కొత్త నేషనల్ హైవే ఏర్పాటు

## అక్కడ బైపాస్‌కు లైన్ క్లియర్ - వాడరేవు పిడుగురాళ్ల మధ్య రోడ్డు విస్తరణ

**ఏపీలో కొత్త జాతీయ రహదారికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఈ మేరకు భూ సేకరణపై క్లారిటీ ఇచ్చారు. నేషనల్ హైవే 167ఏ వాడరేవు - పిడుగురాళ్ల మధ్య విస్తరిస్తున్నారు. ఈ మేరకు నరసరావుపేట దగ్గర బైపాస్‌కు సంబంధించి ఎలైన్‌మెంట్ మార్పు ఉండదని చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. దీంతో అధికారులు బైపాస్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త నేషనల్ హైవే నరసరావుపేట బైపాస్ భూ సేకరణకు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. లైన్ క్లియర్ చేశారు..**

**– నరసరావుపేట, మేజర్ న్యూస్**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారుల పనుల్ని వేగవంతం చేస్తోంది. పెండింగ్‌లో ఉన్న పనుల్ని కూడా తిరిగి ప్రారంభిస్తోంది. ఈ మేరకు బాపట్ల జిల్లా వాడరేవు – పల్నాడు జిల్లా పిడుగురాళ్ల జాతీయ రహదారి 167ఏ విస్తరణ పనుల్లో స్పీడ్ పెంచారు. ఈ నేషనల్ హైవేలో కీలకమైన నరసరావుపేట బైపాస్ రోడ్డుకు సంబంధించి అడ్డంకుల్ని అధిగమించేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. కొంతమంది రైతులు నరసరావుపేట బైపాస్ రోడ్డుకు భూములు ఇచ్చేందుకు అంగీకరించలేదు.. అలైన్‌మెంట్ మార్పించాలని ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఈ బైపాస్ పనుల్ని త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగారు. నరసరావుపేట బైపాస్ డీపీఆర్‌లో ఎలాంటి మార్పులు ఉండవని చంద్రబాబు ప్రకటించారు.. దీంతో లైన్ క్లియర్ చేసినట్లైంది. ఈ మేరకు నరసరావుపేటలో భూసేకరణలో ముందుకెళ్లాలని.. బైపాస్ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ క్రమంలో భూసేకరణ విషయంలో కొందరు రైతులు వెనక్కి తగ్గారు. దాదాపు అందరు రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకురాగా.. జొన్నపాడులో మాత్రం పది మంది రైతులు మాత్రం నో మిగతా 3వ పేజీలో



# ఉపాధి హామీ కూలీల వేతనాలు పెంపు.!

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కూలీల వేతనాలు పెంచుతూ ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వం ఈ విషయాన్ని ఉపాధిహామీ అధికారులకు తెలియజేసింది. ఇకనుంచి ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయటంతో పాటు కూలీల కనీస వేతనాన్ని.. పెంచాలని నిర్ణయించారు....**

**– గుంటూరు, మేజర్ న్యూస్**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కూలీలకు ఎన్డీయే ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. ఇకపై ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయటంతో పాటు కూలీల కనీస వేతనాన్ని రూ. 263 నుంచి రూ.300కి పెంచి ఇవ్వటానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగం బోగస్ మస్టర్లకు అడ్డుకట్ట వేయటంతో పాటు, పని వేళల్లో మిగతా 3వ పేజీలో

# సంక్రాంతికి మార్కెట్ యార్డ్ కమిటీల నియామకానికి
# సీఎం చంద్రబాబు శ్రీకారం



- ఏఎంసీ చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు..
- క్షేత్ర స్థాయిలో 10 వేల పదవులు దక్కే అవకాశం..
- కూటమి నేతలకు కొత్త సంవత్సరం బహుమతి..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలకు కొత్త సంవత్సరం ఆరంభంలోనే నామినేటెడ్ పదవుల బహుమతి లభించనుంది. సహకార సంస్థలు, మార్కెట్ కమిటీల పదవులను జనవరిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ దాదాపు 10వేల పదవులు క్షేత్రస్థాయి నేతలకు దక్కనున్నాయి. వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేలోపు వాటికి నామినేటెడ్ పాలక వర్గాలను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2,300 వ్యవసాయ సహకార సొసైటీలు ఉన్నాయి. వీటిలో ఒక్కోదానికి చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నామినేట్ చేయడం ద్వారా మొత్తం 6,900 మందికి అవకాశం లభించనుంది. వీటిలో ప్రత్యేకించి రిజర్వేషన్లు లేకపోయినా స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సామాజిక న్యాయం పాటించాలని సర్కారు సూచించింది. ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఖరారు చేసే బాధ్యతను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు. సంక్రాంతి నాటికి ఈ పదవులు భర్తీ చేయాలన్న యోచనలో ఉన్నారు. రెండోదశలో జిల్లా సహకార బ్యాంకులు, జిల్లా మార్కెటింగ్ సంస్థలకు కూడా ముగ్గురు సభ్యుల పాలక వర్గాలను నియమిస్తారు. తర్వాత రాష్ట్ర సహకార బ్యాంకు పాలక మండలిని ఖరారు చేసి నామినేట్ చేస్తారు. జిల్లా స్థాయి పదవులు ఆశిస్తున్న నేతలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. సహకార సంస్థల్లో వ్యవసాయేతర సంఘాల పదవులు భర్తీచేసే యోచనలో ప్రభుత్వం ఉంది. వందల సంఖ్యలో మత్స్యకార సొసైటీ లకు నామినేటెడ్ పాలక వర్గాలు నియమించే కసరత్తును సహకార శాఖ చేపట్టింది. వీటినీ జనవరిలోనే భర్తీ చేసే అవకాశం ఉంది. గొర్రెల పెంపకందారుల సొసైటీల పాలక వర్గాల నియామ కంపైనా ప్రతి పాదనలు స్వీకరిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలక వర్గాల నియామక కసరత్తు ప్రభుత్వ స్థాయిలో జరుగుతోంది. వీటికి ఎన్నికలు ఉండవు. రెండేళ్ల కాల పరిమితితో నామినేటెడ్ పాలక వర్గాలను నియమిస్తారు. రాష్ట్రంలో 222 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఒక్కో కమిటీలో చైట్కర్మన్‌తో కలిపి 15 మంది సభ్యులను నియమిస్తారు. ఈ కమిటీల చైర్మన్ పదవుల్లో సగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రొటేషన్‌లో భాగంగా రెండేళ్ల తర్వాత ఇప్పుడు రిజర్వేషన్‌లో ఉన్న చైర్మన్ పదవులు జనరల్ అవుతాయి. ఇప్పుడు జనరల్‌లో ఉన్నవి రిజర్వేషన్‌లోకి వస్తాయి.

## యేసు క్రీస్తు జీవితంఅందరికీ స్ఫూర్తిదాయకం

### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



యేసు క్రీస్తు జీవితం, బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు లాడ్జి సెంటర్ నందుగల నార్త్ ప్యారిష్ చర్చి నందు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలోని పాస్టర్ లు ఆమెకు దీవెనలు అందించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులను ఉద్దేశించి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవన్ని జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలనీ, వీటిని మనం తప్పక ఆచరించాలని, సకల మానవాళికి ఏసు క్రీస్తు ప్రవచించిన ప్రేమ, కరుణ, ఇతరుల పట్ల ఆచరిస్తే ప్రపంచం లో శాంతి నెలకొంటుందని, క్రీస్తు మార్గంలో అందరి జీవితాలు సుఖశాంతులతో, ఫరిడవిల్లుతాయని యేసు క్రీస్తు జన్మదినం విశ్వవ్యాప్తంగా ఎంతో సంతోషకరమైన రోజు అని, ప్రజలు ఆనందోత్సవాల మధ్య ప్రజలు సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని, యేసు క్రీస్తు దీవెనలు మనందరి పై ఉండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

## వాజ్ పేయి శత జయంతి వేడుకలు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో మాజీ భారత ప్రధాని స్వర్గీయ వాజ్ పేయి శతజయంతిని పురస్కరించుకొని స్థానిక అటల్ జన సభ అధ్యక్షులు మైలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్ పేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి జనసభ అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మైలా మాట్లాడుతూ వాజ్ పేయి దేశ అభివృద్ధి కోసం అవినీతికి తావు లేకుండా పరిపాలన చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. గతంలో దేశంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉండేవని, వాజ్ పేయి రోడ్లు అనుసంధానం చేయడంతో ప్రమాదాలను అదుపు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఫ్లై ఓవర్ల బ్రిడ్జి నిర్మాణాల సృష్టికర్త వాజ్ పేయి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట కోటేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, రాచకొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## జెస్సిరాజ్‌కు బాలపురస్కార్ అవార్డు

గుంటూరు, మేజర్ న్యూస్ : మాత్రపు జెస్సిరాజ్‌కు బాలపురస్కిర్ అవార్డు అభించినట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆమె అందుకోనున్నారు. దేశంలోని సాహసబాలలను గౌరవించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 26 వ తేదీని దేశ వ్యాప్తంగా వీర బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని అర్హులైన బాలలకై జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి బాల పురస్కార్ -2024 అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దీనిలో భాగముగా సాహస కార్యాలు, క్రీడలు, సాంస్కృతిక, విద్య, తదితర రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎంపిక చేయబడిన బాలలకు ది. డిసెంబర్ 26 న దేశ రాజధాని అయిన న్యూ ఢిల్లీలో గౌరవ ప్రధాన మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందజేయబడును. ఈ అవార్డుల కొరకు గుంటూరు జిల్లా నుండి వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన 5 గురు బాలల దరఖాస్తులను ఈ అవార్డుల కోసం శ్రీయుత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు వారు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరిగింది. వచ్చిన దరఖాస్తులు అన్నిటిని కేంద్ర స్థాయి కమిటీ పరిశీలించిన పిదప గుంటూరు జిల్లా, మంగళగిరి కి చెందిన కుమారి మాత్రపు జెస్సీ రాజ్ అను బాలికను క్రీడల విభాగము నందు న్యూజీలాండు లో నిర్వహించిన ప్రపంచ ఆర్టిస్టిక్ స్కేటింగ్ పోటీలో భారతదేశం తరుఫున పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి అంతర్జాతీయ స్థాయిలో ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో బంగారు పతకం సాధించినందులకు గాను ప్రధాన మంత్రి బాల పురస్కార్ అవార్డు - 2024 నకు అర్హురాలిగా ఎంపిక చేయడమైనది. ఈ బాలికకు వీర బాలల దినోత్సవంగా సందర్భంగా ది. 26-12-2024 న న్యూ ఢిల్లీ లో గౌరవ ప్రధాన మంత్రి చేతుల మీదుగా అవార్డును అందజేయడం జరుగుతుంది.

## ఘనంగా మాజీ ప్రధాని శత జయంతి వేడుకలు



**పిడుగురాళ్ల,మేజర్ న్యూస్:-1**

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయ్ 100వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా పిడుగురాళ్ల పట్టణంలో ఐలాండ్ సెంటర్ ఎయిర్టెల్ షోరూం ఎదురుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు అలోకం సుధాకర్ బాబు సూచనల మేరకు, పిడుగురాళ్ల మండల అధ్యక్షులు ఆత్మకురి కాశీ విశ్వనాథం ఆధ్వర్యంలో బీజేపి లో వివిధ హోదాలో ఉన్న సీనియర్ నాయకులతో, తదితర పెద్దలు పలు సంఘాల నాయకులు, ఆర్యవైశ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. తదుపరి పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దలు మాట్లాడుతూ.. పార్లమెంటులో చాలా మంది నాయకులు బల్లలు చరుస్తూ అరిచారు. అప్పుడు వాజ్‌పేయి వేగంగా స్పందించారు. 'మరి ఈ మంచి వాజ్‌పేయి విషయంలో ఏం చేయాలనుకుంటున్నారు?"
పరిస్థితి ఎంత సీరియస్‌గా ఉన్నా సరే, తన హాస్య చతురతతో దాన్ని తేలిక చేయడం, ప్రత్యర్థులతో కూడా నవ్వుతూ మాట్లాడడం అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేకత. ఈ విలక్షణ వ్యక్తిత్వంతో పాటు మంత్రిగా ఆయన పని తీరు, భారత రాజకీయాలలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయి. బీజేపీ అగ్ర నాయకులలో ఒకరిగా గుర్తింపు, ఆయన బాల్యం ఉత్తరప్రదేశ్‌లో, యౌవనం మధ్యప్రదేశ్‌లో గడిచాయి. ఆయనకు రాజనీతి శాస్త్రం, లా, జర్నలిజంలో ఆసక్తి ఎక్కువ. రాజకీయాల్లో ఉన్నా కవిత్వంపై తనకున్న ఇష్టాన్ని ఏనాడు వదులుకోలేదు. అనేక ప్రతికూలతలను అధిగమించి మూడుసార్లు దేశానికి ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. బీజేపీలో ఇతర నాయకులు, సంఘ్ పరివార్ నేతలు, కార్యకర్తలు హిందూత్వ అమలు గురించి బహిరంగా ప్రస్తావిస్తున్నా, వాజ్‌పేయి ఏనాడూ తన మితవాద ధోరణిని వదులుకోలేద%శీ%టూ మాజీ ప్రధాని గూర్చి వివరించారు.

# యూఎస్ సైబర్ సెక్యూరిటీలో నాగార్జున సాగర్ యువకుడి ప్రతిభ

**మాచర్ల ప్రతినిధి / విజయపురి సౌత్ మేజర్ న్యూస్** : పల్నాడు జిల్లా లోని మాచర్ల మండలం నాగార్జునసాగర్ కు చెందిన బొల్లా బాల అచ్చుత శ్రీపాదు అమెరికాలోని సైబర్ సెక్యూరిటీ రంగంలో విశేష ప్రతిభ కనబరచి ప్రముఖ కంపెనీల నుంచి ప్రశంసలు పొందుతున్నారు.బాల అచ్చుత శ్రీపాదు ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్మెంట్ టెక్నాలజీలలో,ఆధునిక నియంత్రణా పద్ధతుల ద్వారా కనిపెట్టిన సాంకేతిక పరిజ్ఞానం ప్రముఖ కంపెనీల డేటా భద్రతను పెంపొందించడంలో కీలకంగా మారింది. కస్టమర్ డేటా ప్రైవసీ,నియంత్రణలలో ఆయన కృషి ప్రముఖ రంగాలకు ఒక ఆదర్శంగా నిలిచింది.బాల అచ్చుత శ్రీపాదు 2013 లో గుంటూరు లోని విజ్ఞాన్ యూనివర్సిటీ లో ఇంజినీరింగ్ పూర్తి చేసి,2017 లో అమెరికాలోని న్యూయార్క్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సైబర్ సెక్యూరిటీ లో ఎంఎస్ పూర్తి చేశాడు.అంచలంచలుగా అచ్చుత శ్రీపాదు యూఎస్



లోని ప్రఖ్యాత స్టేట్ స్ట్రీట్ కంపెనీ బిజినెస్ డైరెక్టర్ గా,వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టారు.గ్రామీణ స్థాయి రైతు కుటుంబం నుంచి అగ్రరాజ్యంలోని సైబర్ సెక్యూరిటీ రంగంలో సత్తా చాటి పలు కంపెనీల నుంచి ప్రశంసలు పొందిన బాల అచ్చుత శ్రీపాదు ను పలువురు అభినందించారు. బాల అచ్చుత శ్రీపాదు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు..

నాగార్జునసాగర్ లోని బొల్లా వెంకటేశ్వర్లు,కమలమ్మ దంపతుల రెండవ కుమారుడు బొల్లా బాల అచ్చుత శ్రీపాదు. అచ్చుత శ్రీపాదు ఆధ్వర్యంలో సాగర్ లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.టీసీఎస్ కంపెనీ ద్వారా స్థానిక సాగర్ మత్స్యకారుల కాలనీ లో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు.అలాగే దేశవరపు క్యాంపు తండా లో వాటర్ ట్యాంక్ శ్రీపాదు విరాళంగా అందించారు.

# భవన నిర్మాణాల అనుమతుల్లో మార్పులు..!

## వచ్చే నెలలో ఉత్తర్వులు జారీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భవన నిర్మాణాల అనుమతుల విషయంలో మార్పులు చేసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయగానే అనుమతులు వచ్చేలా కొత్తగా సింగిల్ విండో విధానం తీసుకొస్తోంది. దరఖాస్తుదారుల స్వీయ ధ్రువీకరణపై 15 మీటర్ల ఎత్తు వరకు భవనాలకు అనుమతులు ఇవ్వనున్నారు. ఎన్ఓసీలు త్వరగా వచ్చేలా ప్రభుత్వం తాజా మార్గదర్శకాలు జారీ చేసింది.

**సులభతరం**

భవన నిర్మాణాల ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేస్తోంది. ప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు ఇక నుంచి 500 చదరపు మీటర్ల విస్తీర్ణం చొప్పున అపార్ట్‌మెంట్లలో సెల్లార్ ఏర్పాటుకు అనుమతి లభించనుంది. అదే విధంగా 120 మీటర్ల కంటే ఎత్తైన భవనాల్లో సెట్‌బ్యాక్ 20 మీటర్లకు కుదించేలా నిర్ణయం తీసుకున్నారు. నిర్మాణ విస్తీర్ణం ఆధారంగా ఇప్పటివరకు ప్రతి పది మీటర్ల ఎత్తుకూ సెట్ బ్యాక్ పెంచుతున్నారు. ఈ సమస్యకు సర్కార్ పరిష్కారం చూపుతూ తాజాగా ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అభ్యంతరాలు పరిశీలించి జనవరి మొదటి వారంలో అధికారికంగా జీఓ జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**అనుమతుల్లో మార్పు**

ప్రభుత్వశాఖల నుంచి అనుమతులు తీసుకోకుండా వెలుస్తున్న లే అవుట్ల నియంత్రణకు వాటిలో



అంతర్గత రహదారులు 30 అడుగుల వెడల్పుతో వేస్తే సరిపోయేలా నిబంధనల మార్పుకు ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకొస్తోంది. 40 అడుగుల్లో రోడ్లు ఉండాలన్నది ఇప్పటివరకు ఉన్న నిబంధన మార్పు చేసి రోడ్ల విస్తీర్ణాన్ని 30 అడుగులకు కుదించాలని నిర్ణయించింది. అదే విధం గా బహుళ అంతస్తుల నిర్మాణాలకు ఇప్పటివరకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ, అగ్నిమాపక శాఖ నుంచి తొలుత ఎన్ఓసీ తీసుకున్నాకే డీపీఎంఎస్ పోర్టల్‌లో అర్జీలు చేస్తున్నారు. సింగిల్‌విండో విధానంలో అనుమతులకు దరఖాస్తు అప్‌లోడ్ చేసి ఫీజులు చెల్లిస్తే సరిపోయేలా కొత్త నిర్ణయం తీసుకున్నారు.

**అక్రమాలపై చర్యలు**

దీంతో, ఇక దరఖాస్తు ఇతర ప్రభుత్వశాఖలకు వెళుంది. అధికారులు పరిశీలించి ఎన్ఓసీలు జారీచేసేలా సర్కార్ ఏర్పాట్లు చేసింది. రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, ఇతర శాఖల నుంచి కూడా ఆన్‌లైన్‌లోనే ఇతర అనుమతులు వస్తాయి. అదే విధంగా ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ స్థలంలో, తప్పుడు దస్తావేజులు సృష్టించి వేరొకరి స్థలంలో నిర్మాణాలకు అనుమతులు తీసుకున్నా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నారు.

# ఉపాధి హామీ కూలీల వేతనాలు పెంపు.!

(మొదటి పేజీ తరువాయి)

మార్పులు చేసి కూలీలకు గిట్టుబాటు వేతనం అందించేందుకు పర్యవేక్షణ చేయనుంది. ఈ విభాగానికి డ్వామాలో కీలకంగా జిల్లా విజిలెన్స్ అధికారిని నియమించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు ప్రస్తుతం నాలుగు గంటలు పాటు పని చేస్తున్నారు. అదనంగా మరో గంట పెంచేలా చూడాలని ప్రభుత్వం సూచించింది. ఉపాధి సిబ్బంది, ఏపీడీలు, ఏపీవోలు, ఎంపీడీవోలు నిత్యం మస్టర్లు తనిఖీ చేయాలి. ఈ తరహా చర్యలతో కూలీలకు సగటున మూడు వందల రూపాయల వేతనం లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం అందాలంటే ఏయే పనులు ఎంత సమయంలో చేయాల్సి ఉంటుందనే అంశాలపై జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన వేతన పర్యవేక్షణ విభాగం పర్యవేక్షిస్తుంది.

**బోగస్ మస్టర్లకు మంగళం.**

ఉపాధి పనుల్లో ఇప్పటికే బోగస్ మస్టర్ల బాగోతం నడుస్తుంది. కూలీలు పనికి రాకపోయినా హాజరైనట్లు కొందరు సిబ్బంది మస్టర్లు వేసి వేతనాలు స్వాహా చేస్తున్నారు. వేతన దినాలు దుర్వినియోగం కావటంతో పాటు పనులకు హాజరైన కూలీలకు పూర్తిగా వేతనం అందటం లేదు. అక్రమాలు అరికట్టడానికి జిల్లా స్థాయిలో పర్యవేక్షించే జిల్లా విజిలెన్స్ అధికారి సమన్వయం చేస్తారు

**నిబంధనలో మార్పులు**

ఉపాధి కూలీలకు కనీస వేతనం పెరగటానికి ప్రభుత్వం నిబంధనలు విధించింది. నిధానంగా పనుల గుర్తింపు పని ప్రదేశానికి అనుగుణంగా చేపట్టాలి. ముందస్తుగా అంచనాలు తయారు చేయాలి. నేల స్వభావం, కూలీలు పని చేయటానికి అనువుగా ఉండేలా గుర్తించాలి. జిల్లాను యూనిట్‌గా తీసుకొని పనులు కల్పించాలి. పని వేళల్లో మార్పులు చేయాలి. సాంకేతిక సహాయకులు నిత్యం పర్యవేక్షించాలి. ఏపీడీ, ఏపీవో, ఎంపీడీవోలు మస్టర్లు తనిఖీ చేయాలి. కూలీలు చేసే పని వేళలు, కొలతలు పారదర్శకంగా లెక్కించాలి. వేతనాల రసీదులు కచ్చితంగా ఇవ్వాలి.

**ప్రణాళికాబద్ధంగా పని వేళలు**

జాబ్ కార్డు ఉన్న వారందరికీ దినసరి వేతనం రూ.300 అందేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఉపాధి హామీ అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయం, మార్గదర్శకాల ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి కూలీల పని వేళలు కూడా పెంచుతున్నట్లు అధికారులు చెబుతున్నారు . రోజుకు నాలుగు గంటలు పని చేసే కూలీలు ఐదు గంటల పాటు చేస్తే కూలీ గిట్టుబాటు కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు.. వేతన పెంపుపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని ఇప్పటికే.సిబ్బందిని ఆదేశించారు.

# విధులకు అతిథులు.!. కాలానికి అతీతులు..!!

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ఫీల్డులో ఉన్నట్లు చెప్తున్నారు. నగరంలోని వార్డు సచివాలయాలను పక్కాగా పరిశీలిస్తే ఎక్కడ చూసినా ఇద్దరు, లేకపోతే ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయి. మరికొన్నిచోట్ల ఆరా తీయగా కొన్నిచోట్ల హౌస్‌హోల్డ్ సర్వే పేరుతో సిబ్బంది దుమ్మా కొట్టినట్లు బయటపడింది. మరికొన్ని చోట్ల మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ కార్యక్రమాల కోసం వెళ్లినట్లు తెలిసింది. కొంత మంది సిబ్బంది ఎప్పుడో తీరినప్పుడు విధులకు రావడం కనిపించింది. గత వైసీపీ పాలనలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయగా ఐదేళ్లు గడుస్తున్నా అవి ఇంకా గాడిన పడలేదు. సగటున ప్రతి ఐదు వేల మంది జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసిన అప్పటి ప్రభుత్వం అందులో అడ్మిన్ సెక్రటరీ పర్యవేక్షణలో హెల్త్, ఇంజనీరింగ్, రెవెన్యూ, సర్వేయర్, సంక్షేమ, గ్రామ పోలీస్, డిజిటల్ అసిస్టెంట్, వ్యవసాయ, పశుసంవర్ధక, విద్యుత్ ఇలా పలుశాఖల సిబ్బందిని నియమించారు. అయితే ఆ సిబ్బంది రోజువారీ పనితీరు, పర్యవేక్షణ అంతా గందరగోళంగా ఉంది.

**వస్తారో రారో తెలియదు..**

సచివాలయాల్లోని ప్రధాన శాఖల సిబ్బంది ఆయా శాఖల జిల్లా, మండల స్థాయి అధికారుల సూచనలకు అనుగుణంగా పనిచేస్తున్నారు. అడ్మిన్ సెక్రటరీల్లో పట్టణాల్లో మునిసిపల్ కమిషనర్లు, గ్రామాల్లోని వారు ఎంపీడీవో పర్యవేక్షణలో ఉన్నారు. ఎంపీడీవో, కమిషనర్ల ద్వారా జీతభత్యాల చెల్లింపులు జరుగుతాయి. అదేసమయంలో రోజువారీ పనులు ఆయా శాఖల వారీ ఉంటున్నాయి. దీంతో సచివాలయాల్లో సిబ్బంది పర్యవేక్షణ క్రమపద్ధతిలో ఉండటం లేదు. ఈ కారణంగా ఏ సిబ్బంది ఎక్కడకు వెళ్లారు, ఆఫీసుకు వస్తారా.. రారా? అన్న విషయం కూడా తోటి సిబ్బంది చెప్పే పరిస్థితి ఉండటం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సోమవారం కలెక్టర్ నుంచి గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది అందరూ కార్యాలయాల్లో అందుబాటులో ఉండి ప్రజా విజ్ఞప్తులను స్వీకరించి వాటికి పరిష్కారం చూపాలి. అయితే జిల్లాలోని సచివాలయాల్లో అత్యధిక చోట్ల ఆ పరిస్థితి కనిపించలేదు.

**కార్యాలయాలకు దుమ్మా..**

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పలు. సచివాలయాలను పరిశీలిస్తే 90శాతం సచివాలయాల సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావటం లేదని తెలుస్తోంది.. ప్రస్తుతం జిల్లాలో హౌస్‌హోల్డ్ సర్వే జరుగుతుండగా ఆ పేరు చెప్పి అనేకమంది సిబ్బంది విధులకు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల వరకు సర్వే నిర్వహించి పదిన్నరకు కార్యాలయాల విధులకు హాజరుకావాల్సి ఉంది. అయితే అత్యధిక ప్రాంతాల్లో సర్వే పేరుతో ఆఫీసుకు దుమ్మా కొట్టారు. మరికొన్ని సచివాలయాల సిబ్బంది మండల కార్యాలయాల్లో శిక్షణ తరగతుల పేరుతో హాజరు కాలేదు. ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా పైఅధికారులు అలాంటి రోజు శిక్షణ పేరుతో సిబ్బందిని కార్యాలయాలకు పిలవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అలా ఒకవైపు సర్వే పేరుతో, మరోవైపు శిక్షణ పేరుతో అధికభాగం సిబ్బందికార్యాలయాలకు రాలేదు. మిగిలిన వారు సకాలంలో విధులకు హాజరు కాకపోవడంతో జిల్లాలోని పలు సచివాలయాలు వెలవెలబోయాయి. వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు, సిబ్బంది లేక అవస్థలు పడాల్సి వస్తోంది.

## నాలుగు లైన్లుగా.. కొత్త నేషనల్ హైవే ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నారు. ఈ కొత్త హైవేకు సంబంధించి నాదెండ్ల, నకరికల్లు, రొంపిచర్ల మండలాల్లో భూసేకరణ పూర్తి చేశారు.. ఈ మేరకు సరిహద్దుల్ని కూడా గుర్తించారు. రైతుల నుంచి సేకరించిన భూమిలో ఎంత తీసుకోవాలో మార్కింగ్ కూడా పూర్తి చేశారు. ఈ మేరకు ఆ రైతులందరికి వచ్చే నెలలో రైతుల అకౌంట్లలో నష్టపరిహారం డబ్బులు జమ చేయనున్నారు. 167ఏ జాతీయ రహదారి విస్తరణలో.. బాపట్ల జిల్లా వాడరేవు నుంచి పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల వరకు పనులు జరుగుతున్నాయి. ఈ హైవేను రెండు ప్యాకేజీలుగా నిర్మాణం చేపట్టారు.. మొదటి ప్యాకేజీలో వాడరేవు నుంచి చిలకలూరిపేట వరకు 47 కిలో మీటర్లు.. రూ.825 కోట్లతో పనులు చేస్తున్నారు. రెండేళ్లలో ఈ పనుల్ని పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.. మొదటి ప్యాకేజీ పనులు కొలిక్కి వచ్చాయి. రెండో ప్యాకేజీలో చిలకలూరిపేట నుంచి పిడుగురాళ్ల వరకు పనులు చేపట్టారు. ఈ మేరకు కొత్త హైవేకు సంబంధించి నాదెండ్ల, నరసరావుపేట, రొంపిచర్ల, నకరికల్లు మండలాల్లోని రైతుల నుంచి భూ సేకరణ చేస్తున్నారు. నకరికల్లు, రొంపిచర్ల, నాదెండ్ల మండలాల్లోని రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తే.. నరసరావుపేట మండలంలో రైతులు మాత్రం భూములు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. దీనికి ఓ కారణం ఉంది.. నరసరావుపేట జిల్లా కేంద్రం కావడంతో తమ భూముల ధరలు పెరిగాయంటున్నారు. అందుకే విలువైన భూముల్ని వదులుకోలేమంటున్నారు. 167 జాతీయ రహదారి విస్తరణలో నరసరావుపేట బైపాస్ రోడ్డుకు సంబంధించి భూ సేకరణకు రైతులు నో చెబుతున్నారు. ఈ మండలంలోని కేసానుపల్లి, జొన్నలగడ్డ, ఇసప్పాలెం, రావిపాడు మీదుగా డీపీఆర్ సిద్ధం చేయగా.. ఈ ప్రాంత రైతులు ఎలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు.. ఉప్పలపాడు మీదుగా వెళ్లేలా ఎలైన్‌మెంట్ మార్చాలని.. స్థానిక ప్రజాప్రతినిధులపై ఒత్తిడి చేయగా కుదరలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఎలైన్‌మెంట్ మేరకు ముందుకు వెళ్లాలని చెప్పడంతో భూ సేకరణ పనుల్ని అధికారులు వేగవంతం చేస్తున్నారు.

# క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలు

**మంగళగిరి మేజర్ న్యూస్:**

శాంతిదూత మినిస్ట్రీస్ ఆధ్వర్యం లో మంగళగిరి సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్ లో మంగళవారం అర్ధరాత్రి, బుధవారం ఉదయం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్ధనలు, సమావేశాలు నిర్వహించారు. మినిస్ట్రీస్ ప్రతినిధులు కే . రూఫస్ , కే కే రవి కుమార్ ఆధ్వర్యంలో క్రీస్తు సందేశాన్ని ఆత్మకూరు లోని అపోస్తలిక్ చర్చ్ పాస్టర్ ఎం. సుధీర్ అందించారు. క్రీస్తు కేవలం రెండు వేల సంవత్సరాల క్రితం జన్మించిన దైవం కాదనీ,పాత నిబంధన ( ఓల్డ్ టెస్ట్ మెంట్) కాలం లో కూడా బైబిల్ లో మనకు దర్శన మిస్తారని వివిధ అంశాలను వివరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖుల్లోవైఎస్ఆర్సీపీ నియోజక వర్గ ఇన్చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి, రిటైర్డ్ మేజర్ వీ.ఆర్ . కే. చారి హాజరయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ రహస్యం ఏమిటంటే అహింసా,, శాంతి మాత్రమేనని వారన్నారు. ఆ శాంతి మార్గమే ప్రపంచానికి ఆదర్శంగా నిలచిందని అన్నారు.





## నూతన సంవత్సర శుభవేళ ఉద్యోగులకు
# ప్రభుత్వం డిఏ ప్రకటించాలి..



**వినుకొండ మేజర్ న్యూస్**

నూతన సంవత్సర శుభవేళ వీలైనంత త్వరగా నూతన పిఆర్సి కమిషన్ ను వేసి మధ్యంతర భృతిని ప్రకటించాలి. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వినుకొండ నియోజకవర్గంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి హైమారావు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బి.వి నాగేశ్వరావు నేతృత్వంలో విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. తదనంతరం అసెంబ్లీ చీఫ్ విప్ మరియు వినుకొండ నియోజకవర్గం శాసనసభ్యులు జీ వి ఆంజనేయులు ని కలిసి ఉద్యోగస్తులకు నూతన పిఆర్సి కమిషన్ను నియమింపజేసి, వెంటనే మధ్యంతర భృతి ప్రకటించేలా చూడాలని, వెంటనే సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ కు చర్యలు తీసుకోవాలని, పదో తరగతి చిన్నారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలోని లోపాలను సవరించాలని, నూతన సంవత్సర శుభవేళ ఉద్యోగస్తులకు ప్రభుత్వం D.A ప్రకటించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ పక్షాన విన్నవించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన చీఫ్ విప్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాతంగి సాంబశివరావు, బెల్లంకొండ మండల కమిటీ కార్యదర్శి కూరపాటి రాజా,NTA రాష్ట్ర కార్యదర్శులు రాజ చౌదరి, సెల్వరాజ్, గుంటూరు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయి విశ్వనాథ్, పి.లలిత బాబు, గుంటూరు నగర అదనపు కార్యదర్శి టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి
# అటల్ బిహారీ వాజ్పేయి




**వినుకొండ మేజర్ న్యూస్**

భారత రాజకీయాలు ఉన్నంతకాలం గుర్తుండిపోయే మహాశిఖరం, దేశ సేవకోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తిత్వం.. భారత రత్నం.. మూడుసార్లు దేశ ప్రధాని అటల్ బిహారి వాజ్?పేయి 100 శతజయంతి సందర్భంగా ఘన నివాళులు. అభివృద్ధికి, సూపరిపాలనకు కొత్త బాట చూపిన పాలనాదక్షుడు అటల్ జీ బాటలో పురోగమిద్దాం స్వర్ణంధ్రప్రదేశ్ ను, నవ భారతాన్ని సాధించుకుందాం.

# నారాయణ స్కూల్ ఆవరణలో క్రిస్మస వేడుకలు

**వినుకొండ, మేజర్ న్యూస్**

వినుకొండ వెల్లటూరు రోడ్డు నారాయణ స్కూల్ ఆవరణలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ రెడ్డి, ఏజీఎం చేతులమీదుగా కేక్ కట్ చేసి వారు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమని శాంతి సమాధానాలతో జీవిస్తూ పొరుగు వారిని ప్రేమించడమే నిజమైన క్రిస్మస్ అని పాఠశాల చిన్నారులకు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు





క్రిస్మస్ వేషధారణ లతో అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్షవ ర్ధన్ రెడ్డి ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి కోఆర్డినేటర్స్ భద్రారెడ్డి గౌసియా రిహాని స్కూల్ ఇన్చార్జీలు మాధవి అనురాధ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ మరియు విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి వందో జయంతి వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్**

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి 100వ జయంతి వేడుకలు స్థానిక భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో ఘనంగా జరిగాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు పార్టీ సంస్థ గత ఎన్నికల జిల్లా అధికారి పివి కృష్ణారెడ్డి సహాయ అధికారి మా వెంగల్ రెడ్డి జిల్లా సభ్యత్వ ప్రముఖ్ శ్రీనివాసరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్ల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్, తన అధ్యక్షుడు ఆడిటర్ రాఘవులు తదితరులు పాల్గొన్నారు. వాజ్పేయి జయంతి సుపరిపాలన దినంగా భారతదేశమంతా జరుపుతున్నారని. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బూతులు గురించి మార్గదర్శనం చేశారు అన్ని బూతుల్లో కమిటీలు నియమించి మండల అధ్యక్షులు ఎన్నుకోవాలని మరే రాజకీయ పార్టీలో లేని విధంగా కిందిస్థాయి నుండి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకి తాళిబొట్లు అందజేసిన టిడిపి నాయకులు



**బొల్లాపల్లి మేజన్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబంలో జరుగుతున్న వివాహానికి తాళిబొట్టు అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ నియోజకవర్గం ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ గౌరవ అధ్యక్షులు కాసరగడ్డ గోవిందరాజులు ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ గంగినేని రమణయ్య బొల్లాపల్లి మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు బొప్పూడి.శ్రీనివాస్ ముప్పాళ్ళ శ్రీనివాసరావు,,గరికపాటి శరత్ బాబు, కాసరగడ్డ చిన్న వీరాంజనేయులు, బీసీ నాయకులు శిలం ఐతన్న, పేరుసోమల చిన్నలింగయ్య, డీలర్ తోర్లకొండ వెంకయ్య, యలమందల పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరుక్మిణి సమేతగోవర్ధన స్వామిదేవాలయంలో సంకీర్తన గానం

**తెనాలి, మేజర్ న్యూస్**

నెహ్రూ రోడ్ లోనిశ్రీరుక్మిణి సమేతగోవర్ధన స్వామిదేవాలయము, శ్రీఆంజనేయస్వామివారి దేవస్థానంనందు శ్రీహరినామ సంకీర్తన బృందం వారిచే సంకీర్తన గానం బుధవారం నిర్వ హించారు. కార్యక్రమంలో పెరవలి వంశీకృష్ణ ,అందె బాల చంద్రమౌళి, అందె రాజేశ్వరి, తన్మయి, మాదల సాయిహనుమంతరావు, నాగఅర్చన, రూపశ్రీ,, నందిపాటి దుర్గామల్లేశ్వరి, దంటుశర్వాణి, పువ్వాడవిష్ణు ప్రియ,శ్రీపూజిత, కొప్పురపు అనిత మాధవి , నంది కంటి జయలక్ష్మి,పూజిత, టీవీఎస్ శాస్త్రి,సంకీర్తనలలో పాల్గొన్నారు. శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రతివారం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానములు సంయుక్త ఆధ్వర్యంలో గోవర్ధనస్వామి దేవాలయం నందు వారం భజన కార్యక్రమం నిర్వహించబడుచున్నది. తిరుమలలో ఈ బృందం చే శుక్రవారం భక్తిరంజని ఉంటుందని గురువు పెరవలి వంశీకృష్ణ తెలియజేశారు.



## శావల్యాపురం స్టేషన్‌ను పరిశీలించిన డీఎస్పీ నాగేశ్వరరావు



**శావల్యాపురం, మేజర్ న్యూస్**

నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు ఈరోజు శావల్యాపురం మండలం పోలీసు స్టేషన్ వార్షిక తనికీ చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ రూరల్ సిఐ బి. ప్రభాకర్ రావు..ఎస్ ఐ లొకేశ్వ రావు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండగే క్రిస్మస్ : డాక్టర్ జీవిత ప్రకాష్

**మాచవరం , మేజర్ న్యూస్**

ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండగే క్రిస్మస్ అని, సర్వ మానవాళిని రక్షించుటకు ఏసుక్రీస్తు జన్మించారని తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ డాక్టర్ జీవిత ప్రకాష్ మీసాల అన్నారు. మండలంలోని అన్ని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మాచవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలోని క్రీస్తు లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ వై ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.



చర్చిలో పెయింటింగ్ తో పాటు, డెకరేషన్ లతో సండే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో క్రైస్తవ చూపర్లలను ఆకట్టుకున్నాయి. మాచవరం జీసస్ గాస్పియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ పేరం సుందర్ రావు పిన్నెల్లి తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వేమవరపు గురు ప్రసాద్ చర్చిలో దైవ సందేశాన్ని అందించారు.

తెల్లవారుజామున గ్రామ పురవీధుల్లో క్యాండీల సర్వీస్ చేసుకుంటూ నేడు రక్షకుడు పుట్టి ఉన్నారని, క్రీస్తు జననం గురించి ప్రజలకు పాటలు ద్వారా, వాక్యము ద్వారా తెలియజేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.



# అమ్మో లాయర్ స్టేట్




**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ పట్టణంలోని లాయర్ స్టేట్ నందు వచ్చే పోయే వాహనాలతో ట్రాఫిక్ విపరీతంగా ఉండటమే కాకుండా ట్రాఫిక్ అంతరాయము కలిగించే విధంగా రోడ్డుపైన బైక్ ఉంచుటము నడిరోడ్డు పైన కారులు ఆటోలు ఉంచుతూ వాహనదారులకు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఈ రోడ్డులో బ్యాంకులు షాపులు ఆఫీసులో హాస్పిటల్స్ ఉండటంతో టయానికి చేరవలసిన ప్లేస్ కి చేరలేకపోతున్నామని వాహనదారులు చెబుతున్నారు ఈ రోడ్డులో కొన్ని షాపులకు కొన్ని కాంప్లెక్స్ లకు పార్కింగ్ ఉన్నప్పటికీ పార్కింగ్ అద్దులకు తిప్పుతూ ఉంటే మున్సిపాలిటీ వాళ్ళ దృష్టికి వెళ్లలేదా పార్కింగ్లో ఉండవలసిన వాహనాలను నడిరోడ్డు మీద ఉంచుతూ ఉంటే పోలీసుల దృష్టికి వెళ్లలేదా పార్కింగ్ లో ఉండవలసిన బైక్లు రోడ్డుమీద ఉంచుతున్నారని ప్రజలు చెబుతున్నారు అంత చేస్తున్న మున్సిపాలిటీ వాళ్ళ దృష్టికి వెళ్లలేదా వెళ్లిన మున్సిపాలిటీ వాళ్లు పట్టించుకోవడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇంత జరుగుతున్న వారి పైన ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు అని ప్రజలు అడుగుతున్నారు ఇప్పటికైనా నడిరోడ్డు మీద ఉంచుతున్నా ఆటోలను కారులను రోడ్లమీద ఉంచకుండా నియంత్రించి ఆ రోడ్డుని వచ్చే పోయే వాహనాలకు ఇబ్బందులు గురి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు తెలియజేస్తున్నారు.



## మనుస్మృతి దహన దినోత్సవం రోజు

**క్రోసూరు, మేజర్ న్యూస్**

మనుస్మృతి దహన దినోత్సవం రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ పరిరక్షణ మండలి హానర్బల్ చైర్మన్ గార్లపాటి దాసు బుధవారం విలేకరులతో మాట్లాడారు. అయన మాట్లాడుతూ మన సమాజాన్ని భయంకరమైన మన నీడను తాకితే మైలా పడతారని సూర్యుడు నడినెత్తిన ఉన్నప్పుడే గ్రామాల్లో నడవాలని, మన స్త్రీలు పెళ్లి చేసుకోవాలి అంటే బ్రాహ్మణుడి దగ్గర మూడు రాత్రులు గడపాల్సిందేనని, వేదాలు వింటే చెవిలో



సీసం పోసే లాంటి భయంకరమైన శిక్షలు వేసి మన తాత ముత్తాతలా ప్రాణాలు తీసిన ఈ మనుధర్మ శాస్త్రాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బహిరంగంగా తగులు పెట్టి ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలకు ఊపిరి పోసి, మన తాత ముత్తాతల రక్త మాంసాలు పీకుతున్న మనిస్మృతిని(మనుధర్మ శాస్త్రం) తగులు పెట్టిన రోజును డిసెంబర్ 25న దేశ ప్రజలందరికీ మనుస్మృతి దహన దినోత్సవం సందర్భంగా గార్లపాటి దాసు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆగి ఉన్న బస్సును ఢీ కొట్టిన లారీ ఒకరు మృతి

**నకరికల్లు, మేజర్ న్యూస్**

నకరికల్లు,మండల కేంద్రమైన నకరికల్లులోని అద్దంకి-నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగినది. ఈ ప్రమాదంలో చీమలమర్రి గ్రామానికి చెందిన తోక కొండయ్య మరణించగా అతని భార్య గాయపడ్డారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు తన భార్య తో రోడ్డు దాటుతుండగా పిడుగురాళ్ల వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి



అక్కడ నిలిచి ఉన్న బస్ ను డీ కొట్టటంతో. బస్ ముందుకు వెళ్లి మృతుడిని మరియు అతని భార్యని డీ కొట్టగా మృతునికి తీవ్రగాయాలవ్వగా అంబులెన్స్ లో నరసరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ కొండయ్య మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. అతని భార్యకు ఎడమ కాలు విరిగినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. సురేష్ తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**క్రోసూరు, మేజర్ న్యూస్**

మండలంలోని అన్నీ గ్రామాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్ధన మందిరంలంలో బైబిల్ వ్యాఖ్యలును వివరించారు. భక్తిగీతాలు, భజనలతో విశ్వాసకులు భక్తి పారవశ్యం పొందారు.







## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు



**క్రోసూరు, మేజర్ న్యూస్**

అచ్చంపేట మండలం తాళ్లచెరువు గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గారి దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# పారిశుద్ధ్య కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి

## వైసీపీ ప్రభుత్వ హయాంలో కార్మికుల సంక్షేమం గాలికి

## జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

పట్టణాలను సుందరీకరించి, ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తున్న పారిశుధ్య కార్మికుల జీవన ప్రమాణాలు పెంపోందించటానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ విధానాలతో మున్సిపల్ కార్మికులు అనేక ఇబ్బందులు పడ్డారని, కరోనా కష్ట కాలంలో సేవలందించిన కార్మికులకు సరైన ఆదరణ లేకుండా పోయిందని ఆరోపించారు.

**వైసీపీ పాలనలో అధోగతిపాలైన మున్సిపల్ కార్మికులు...**

వైసీపీ అధినేత జగన్ ఎన్నికల ముందు పాద యాత్ర సమయంలో ఎన్నో హామీలిచ్చారని, కానీ ముఖ్యమంత్రి అయ్యాక.. ఆ హామీలేవీ సక్రమంగా నెరవేర్చలేదన్నారు. మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ (ఆప్కాస్) పరిధిలోకి పట్టణ, స్థానిక సంస్థల్లోని పారిశుధ్య కార్మికులను చేర్చారని. దాని వల్ల వీరికి మేలు జరగకపోగా తీవ్రంగా నష్టం వాటిల్లిందన్నారు. ఆప్కాస్ పరిధిలో చేర్చిన కార్మికులను 'పే స్లిప్పు'ల్లో ఎంప్లాయిగా చూపించిన కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులని వేటు వేశారని,. అటు వేతనం పెరగక.. ఇటు సంక్షేమ పథకాలకు దూరమయ్యారని వెల్లడించారు. నిబంధనల ప్రకారం నివాస ప్రాంతాల్లో ప్రతి 250 ఇళ్లకు ముగ్గురు చొప్పున కార్మికులు పనులు చేపట్టాల్సి ఉందని, గత ప్రభుత్వంలో ఖాళీలు భర్తీ చేయకపోవడం, అదనపు నియామకాలు చేపట్టకపోవడంతో సగటున 400-500 ఇళ్లకు ఒక కార్మికుడు పని చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు, జత చెప్పులు, తువ్వాళ్లు. నెలకో సబ్బు ఇవ్వాలని . మూడు నెలలకు ఒక్కో కార్మికుడికి 100 గ్రాముల చొప్పున కొబ్బరి నూనె సరఫరా చేయాలని,ఒక్కో కార్మికునికి నెలకు రెండు జతల చేతి తొడుగులు (గ్లౌజ్‌లు), 10-15 మాస్కులు ఇవ్వాలని. అవసరానికి తగినట్లు చీపుళ్లు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. కాని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో పారిశుధ్య కార్మికుల జీవితాల్లో పెనుచీకట్లు అలుముకున్నాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో వీరికి సరైన న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ , ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి మున్సిపల్ కార్మికుల సమస్యలు తీర్చాలని కోరారు.

# క్రిస్మస్ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ



**చిలకలూరిపేట, మేజర్ నన్యూస్**

నాదెండ్ల మండలం గణపవరం లోని చౌటు పాలెంలో ఉన్న బైబిల్ ఫెయిత్ లూధరన్ చర్చిలో , స్థానిక స్వచ్చంద సేవా సంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో బుదవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు, వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ జరిగింది. తొలుత చర్చి పాస్టర్ రెవరెండ్ గల్లా పీటర్ ప్రత్యేక క్రిస్మస్ సందేశం వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ వలేటి హిమవంతరావు హాజరై మాట్లాడుతూ గార్డ్స్ చేస్తున్న సేవలు కొనియాడారు. పేదలను అదుకోవడమంటే భగవంతునికి సేవ చేయటమే అన్నారు. మరో అతిథి మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు, ఏజిపి దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే చర్చిలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలు అందజేస్తున్నట్టు తెలిపారు. అనంతరం 50 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు అధ్యక్షత వహించగా, గ్రామ పెద్దలు హరిబాబు, జంపని రామారావు జగ్రిపోతుల బుల్లిబాబు, తుర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ వడ్లన సతీష్ చంద్ర, సంఘ పెద్దలు, కమిటీ సభ్యులులతోపాటు సంఘస్థులు పాల్గొన్నారు.

# ఆదాయపు పన్ను కట్టేవారు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

## ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఓ ఆర్ సుప్రియ రావు..

**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ప్రభుత్వం నిబంధనలకు అనుసరించి పన్నులు చెల్లించాలని ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ రేంజ్ టు డాక్టర్ ఓ ఆర్ సుప్రియ రావు అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలు నందు ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆదాయం పనులు చెల్లించే వారికి సందేహాలు ఉంటే చేయటానికి తమ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. మరొక అతిథిగా పాల్గొన్న ఆదాయ పన్ను శాఖ అధికారి జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ డైరెక్ట్ టాక్స్ వివాద్ సే విశ్వాస్, మోసపూరిత రిఫండ్స్ అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను పన్ను చెల్లింపు దారులు వినియోగించుకోవాలని కోరారు. ఖచ్చితమైన క్లెయిమ్స్ ను అందజేయాలని సూచించారు. రిటర్న్స్ అందజేసేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమానికి ఆడిటర్ జి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పలనాడు జిల్లా టాక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తూబాటి మూర్తి, గబ్బిటి బాలసుబ్రమణ్యం, కటకం శివరాం ప్రసాద్, సుబ్బారావు గుప్తా ట్యాక్స్ బార్ అసోసియేషన్ సభ్యులు, పలువురు వ్యాపారస్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# సాయం చేయడంలోనే నిజమైన క్రిస్మస్

**తెనాలి, మేజర్ న్యూస్**

మనకున్నదాంట్లో లేనివాళ్ళకు సాయం చేయడంలోనే నిజమైన క్రిస్మస్ ఆనందముందని సినీ దర్శకుడు దిలీప్ రాజా నిరుపేదల సేవతో పండుగ జరుపుకున్నారు. నిరాశ్రయులును గుర్తించి నూతన వస్త్రాలు,భోజనం,నిత్యావసరాలను పంపిణి చేశారు.క్రీస్తు బోధనలు మానవాళి మనుగడకు దిక్సూచివంటివని అన్నారు. ప్రతి ప్రార్ధనకు సమాధానం ఇస్తున్న నిజరక్షకుడు క్రీస్తు అన్నారు. బుధవారం ఆయన నిరు పేదలైన యానాది సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలతో క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. శివారు ప్రాంతాల్లో, పొలాల్లో నిరాశ్రయులుగా జీవిస్తున్న గిరిజన బాలికలకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. కార్యక్రమంలో సహాయ దర్శకులు నరేష్ దోనె, మణి పాల్గొన్నారు.

# రాజకీయాలకు ప్రతిరూపం అటల్ వాజ్ పాయ్

**తెనాలి, మేజర్ న్యూస్**

భారతదేశ రాజకీయాలలో విలువలకు పెద్ద పీట వేయడం ద్వారా ప్రజల గుండెల్లో భారత మాజీ ప్రధాని అటల్ జీ చిరస్థాయిగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన శతజయంతిని సుపరిపావనా దినోత్సవంగా జరుపుకోవడం బిజెపి శ్రేణులకు గర్వకారణ మని పార్టీ నాయకులు అటల్ జీకి ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక శివాజీచౌక్ లో బుధవారం, భారత పూర్వ ప్రధాని, భారత రత్న, అటల్ బిహారీవాజెపాయ్ శతజయంతిని, పట్టణ, మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అటల్ జీ చిత్రపటం చెంత పువ్వులుంచి నివాళి అర్పించిన నాయకులు, భారతీయ జనతా పార్టీ, వ్యవస్థాక అద్యక్షులుగా, ఆరు సంవత్సరాలు దేశ ప్రధానిగా, నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా అభివృద్ధి, సంక్షేమం పంపిణీ వంటి అంశాలతో మెరుగైన, సుపరిపాలన అందించారని అన్నారు. విలులకు కట్టు బడి, ప్రధాని పదవిని సైతం, తృణప్రాయంగా వదలేసి విలువలతో కూడిన రాజకీయానికి ప్రాధాన్యత నిచ్చిన అరుదైన నేత, అటల్ జీ అని నివాళి అర్పించారు. ఈసందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు, పమిడిముక్కల. సాంబశివ రావును సత్కరించారు.ఆప్రాంతంలో పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కటారి వాసుదేవ నాయుడు, నెల్లూరు జిల్లా ఇన్చార్జి గాజుల వెంకయ్య నాయుడు, మంగళగిరి ఎన్నికల ఇంచార్జి సిహెచ్ విజయభాస్కరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కడియాల నందకిషోర్, సీనియర్ నాయకులు తమిరిశ అనంతా చార్యులు, తమిరిశ రఘు, సిఖా రవీంద్ర, అడుసుమల్లి సుధాకర్, దుద్దు కూరు హనుమంతరావు మల్లపురాజు కనక దుర్గ, దారాసాయి గుప్తా,గాన కళావతి,కొత్తపల్లి యోగానంద కిషోర్, టి వెంకటేష్, వై రామన్ రాజు, వెంకటేశ్వరరావు, దూరు వీరయ్య, కొవ్వూరు శ్రీను, వై కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన ఉషోదయా విద్యార్థులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయిలో డాక్టర్ కే ఎల్ పి పబ్లిక్ స్కూల్ నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన స్పెల్ బీ పోటీల్లో శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరం విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ స్పెల్ బీ పోటీల్లో ఇంటర్నేషనల్ స్కూల్స్ తో సహా 30 పాఠశాలలు పాల్గొనగా అందులో ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్, చౌడవరం విద్యార్థులు ఐ.హసీనా బేగం(10వ తరగతి), ఎస్.ఎమ్. బి. రిద(8వ తరగతి )విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ యన్ మంగాదేవి విజేతలను అభినందించి, ఆధునిక యుగంలో విద్యార్థులు రాణించాలంటే ఆంగ్లంలో నైపుణ్యం సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఏఓ దుర్గా రఘురామ్, చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి , ప్రిన్సిపల్స్ డాక్టర్ యం.డి. నస్రీన్, లక్ష్మీ ప్రసన్న, మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# వాజ్ పేయి భారతదేశానికి అందించిన సేవలు అజరామరం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భారతదేశానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి అందించిన సేవలు అజరామరం అని, అందుకే ఆయనను భారతరత్నతో గౌరవించు కున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. బుధవారం గుంటూరు నాజ్ సెంటర్ లో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి, వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో అరుదైన నాయకుడు అటల్ బిహారి వాజ్ పేయి అని, ఆయనకు ఎవరూ సాటిరారు అని ఎమ్మెల్యే మాధవి తెలిపారు. నమ్ముకున్న సిద్ధాంతాల కోసం

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి

కట్టుబడి ఉన్న వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. ఆయన అజాత శత్రువు అని, భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో అటల్ బిహారీ వాజ్ పేయి రాజకీయ భీష్మునిగా అభివర్ణించారు అంటే అటల్ బిహారీ వాజ్‌పేయిని శత్రువులు కూడా విమర్శించని గొప్ప వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. భారతదేశంలో ప్రతీ ఒక్కరినీ మతాలకు అతీతంగా కులాలకు అతీతంగా అన్ని వర్గాల వారిని ఆదరించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అటల్ బిహారీ వాజ్ పేయి అని, అటువంటి వ్యక్తి విగ్రహాన్ని ఈ రోజు గుంటూరులో ఆవిష్కరించుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో చంద్రబాబుగారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానిగా అటల్ బిహారీ వాజ్ పేయి ఎంతగానో సహకరించారని, ఇందుకు కొన్ని సాక్ష్యాలు నిలిచాయని ప్రధానంగా ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా హైద్రాబాదుకు రావటం, అబ్దుల్ కలాంని రాష్ట్రపతిని చేయడంలోనూ, దేశానికి తొలి దళిత స్పీకర్ జీఎంసీ బాలయోగిని అందించడంలోనూ అటల్ బిహారీ వాజ్ పేయి సహకారం, చంద్రబాబు గ కృషితోనే సాధ్యమయ్యాయి అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహానుభావుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.

# తెనాలిలో పర్యటించిన జిల్లా ఎస్పి సతీష్ కుమార్

**తెనాలి, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ బుధవారం తెనాలిలో పర్యటించారు. తొలుత కొత్తపేటలోని తాలూకా సర్కిల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. డి.ఎస్.పి జనార్ధనరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావుతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులను తనిఖీ చేసిన అనంతరం పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాధారణ పర్యటనలో భాగంగా తెనాలి రావడం జరిగిందని ఎస్పీ సతీష్ కుమార్ తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అక్కడి నుండి డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి అక్కడ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. పలు పోలీస్ స్టేషన్ల సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడారు.




18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

సూర్య
www.suryaa.com

అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పారదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

జి.శ్రీనివాసరావు
గుంటూరు జిల్లా ఇన్‌చార్జి
సెల్ : 9959426987

ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)
స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.
సెల్ : 8897455466

జి.హిరన్మాయి(కన్నల్)
నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి
జిల్లా క్రైమ్ రిపోర్టర్

శేషగిరి రాజు
మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 8341408201

వై.ఏసుబాబు
గురజాల ఆర్సీ ఇన్‌చార్జి
సెల్ : 9701250872

బి.పూర్ణచంద్రరావు
సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9866246951

చెవుల రంగారావు
మెడికల్ రిపోర్టర్, గుంటూరు
సెల్ : 9490544635

యం.కృష్ణ
మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9393309149

వి.రవికుమార్
తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 99083 38200

డి. చైతన్య
వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి
సెల్ : 9381968453

వి.లూథర్
నరసరావుపేట రిపోర్టర్
సెల్ : 7799382078

జి.ఏలియా
ముప్పాళ్ళ రిపోర్టర్
సెల్ : 9392231959

బి.సాంబశివరావు
రాజుపాలెం రిపోర్టర్
సెల్ : 9949382676

రమేష్
దుగ్గిరాల రిపోర్టర్
సెల్ : 9866782780

ఎస్.వెంకటేశ్వర్లు
పెదకాకాని రిపోర్టర్
సెల్ : 9948175840

కె.నాగరాజు
రిపోర్టర్, గుంటూరు
సెల్ : 7799881000

డి.రమేష్
ఈపూరు రిపోర్టర్
సెల్ : 9110734898

పి.లక్ష్మీనారాయణ
నూజెండ్ల రిపోర్టర్
సెల్ : 9666474953

ఎస్.కె. రవూఫ్
శావల్యాపురం రిపోర్టర్
సెల్ : 7989434737

వి.వెంకట్‌రెడ్డి
బొల్లాపల్లి రిపోర్టర్
సెల్ : 8019199991

బి.గురవయ్య
వినుకొండ క్రైం రిపోర్టర్
సెల్ : 9908340426

వి.లక్ష్మీనారాయణ
రెంటచింతల రిపోర్టర్
సెల్ : 8500079075

పి.వెంకటేశ్వర్లు
దుర్గి రిపోర్టర్
సెల్ : 8185815858

టి.శ్రీకాంత్
వెల్దుర్తి రిపోర్టర్
సెల్ : 9912818723

పి.మణికంఠ
మాచర్లటౌన్ రిపోర్టర్
సెల్ : 7013169885

ఎస్.డి.మహబూబ్
మాచర్ల క్రైం రిపోర్టర్
సెల్ : 9989124898

పి.అమర్
దాచేపల్లి రిపోర్టర్
సెల్ : 9985646999

ఎం.కోటేశ్వరరావు
మాచవరం రిపోర్టర్
సెల్ : 6303775169

డి.మల్లికార్జునరావు
యడ్లపాడు రిపోర్టర్
సెల్ : 8309237441

రమేష్
క్రోసూరు రిపోర్టర్
సెల్ : 9493148828

రాజ్‌కుమార్
పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్
సెల్ : 9160218268

షేక్ నాగూర్
నకరికల్లు రిపోర్టర్
సెల్ : 98489 26300